బస్సులు ఎప్పుడు వస్తాయో తెలీదు

● సమయ పట్టిక ఏర్పాటు చేయాలని ప్రజల విజ్ఞప్తి

అల్లాపూర్, జూన్ 8(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ నుంచి పర్వత్‌నగర్ వరకు కూకట్‌పల్లి బస్ డిపో ఆధ్వర్యంలో బస్సులు నడుపుతున్నారు. అయితే పరిమిత సంఖ్యలో ట్రిప్పులు ఉండటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. బస్సుల కోసం నిలబడి, అవి ఎంతకీ రాకపోయేసరికి ఆటోలో ప్రయాణం చేయాల్సి వస్తుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ అధికారులు తులసి నగర్, వివేకానందనగర్ కూడలి వద్ద ఓ టైంటేబుల్ ఏర్పాటు చేయాలని, తద్వారా బస్సుల్లో ప్రయాణించే వారి సంఖ్య పెరుగుతుందని స్థానికులు చెబుతున్నారు.

ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు నివాళులు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 8(ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని ఆ పార్టీ కేపీహెచ్‌బీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. వారి మృతి నియోజకవర్గ ప్రజలతో పాటు పార్టీ నాయకులు, అభిమానులను తీవ్రంగా కలచివేసిందన్నారు. గోపీనాథ్ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలన్నారు.

నేడు ప్రజావాణి

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 8(ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాలతో పాటు కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో నేడు ప్రజావాణి నిర్వహిస్తున్నారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కాలనీలు, బస్తీల్లో నెలకొన్న సమస్యలను నేరుగా అధికారులను కలిసి రాతపూర్వకంగా తెలియజేయవచ్చు. సర్కిల్ కార్యాలయాల్లో పరిష్కారం కాని వాటి గురించి జోనల్ కార్యాలయంలో కూడా ఫిర్యాదు చేసి పరిష్కారం కోరవచ్చు. ఆయా కార్యాలయాల్లో జరిగే ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్లు, జోనల్ కమిషనర్‌తో పాటు సంబంధిత అధికారులు అందుబాటులో ఉంటారు.



సభ్యత్వ కార్డులను పంపిణీ చేస్తున్న ముమ్మారెడ్డి ప్రేమకుమార్ తదితరులు

జనసేన కార్యకర్తలకు సభ్యత్వ కార్డుల పంపిణీ

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 8(ఆంధ్రజ్యోతి): జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యత్వం పొందిన కార్యకర్తలు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5 లక్షలు ఇస్తామని ఆ పార్టీ కూకట్‌పల్లి నియోకవర్గ ఇన్‌చార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ అన్నారు. ఈ మేరకు కేపీహెచ్‌బీ ఐదో ఫేజ్‌లోని పార్టీ కార్యాలయంలో ఆదివారం సభ్యత్వం చేయించిన వాలంటీర్లు, జన సైనికులు, వీర మహిళలకు ఐడీ కార్డులను పంపిణీ చేశారు. నియోజకవర్గంలో మూడు వేలకు పైగా సభ్యత్వాలు చేయించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తల కృషి ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లా శంకర్, సలాది శంకర్, దొరబాబు, పోలెబోయిన శ్రీనివాస్, మత్తి శ్రీనివాస్, ప్రభు చైతన్య, పులగం సుబ్బు, భూశంకర్, రామకృష్ణ, వెంకటేశ్వరరావు, పాదం సూర్య, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

362 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు

● ఐటీ కారిడార్‌లో అత్యధికంగా నమోదవుతున్నట్లు వెల్లడి

హైదరాబాద్ సిటీ, జూన్ 8(ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వారం రోజుల వ్యవధిలో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్‌లో 362 మందిపై కేసులు నమోదయ్యాయి. ఐటీ కారిడార్ చుట్టు పక్కల ప్రాంతాల్లోనే ఎక్కువ మంది మద్యం తాగి వాహనాలు నడుపుతున్నట్లు తనిఖీల్లో వెల్లడవుతోంది. కమిషనరేట్ పరిధిలో మొత్తం 16 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లు ఉండగా, ఆయా స్టేషన్‌ల పరిధిలో ప్రత్యేకంగా నిర్వహించిన తనిఖీల్లో 362 కేసులు నమోదయ్యాయని సైబరాబాద్ పోలీసులు తెలిపారు. తనిఖీల్లో 260 ద్విచక్ర వాహనాలు, త్రిచక్ర వాహనాలు 24, కార్లు 73, 5 భారీ వాహనాల డ్రైవర్లు మద్యం తాగి డ్రైవింగ్ చేస్తున్నట్లు గుర్తించామని చెప్పారు. పట్టుబడిన వారిలో బీఏసీ(బ్లడ్ ఆల్కహాల్ కాన్‌సెంట్రేషన్) స్థాయి 35 ఎంజీ/100 ఎల్ నుంచి 200ఎంజీ/100 ఎంఎల్‌గా ఉందని, అదేవిధంగా 30 మందిలో 201ఎంజీ/100ఎంల్ నుంచి 200ఎంజీ/100ఎంఎల్‌గా ఉందని తెలిపారు. తనిఖీల్లో పట్టుబడిన వారిపై బీఎన్ఎస్ చట్టం 105 సెక్షన్ ప్రకారం కేసులు నమోదు చేసి, కోర్టులో హాజరుపరిచారు. మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో అత్యధికంగా 64 మంది, శంషాబాద్‌లో 42 మంది, షాద్‌నగర్, చేవెళ్ల పీఎస్ పరిధుల్లో 32, జీడిమెట్ల పరిధిలో 31 మంది చొప్పున మొత్తం 362 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు సైబరాబాద్ పోలీసులు వెల్లడించారు. మద్యం మత్తులో వాహనాలను నడపడం ప్రమాదకరమని, తనిఖీల్లో పట్టుబడితే పదేళ్ల వరకు జైలు శిక్షతో పాటు జరిమానా ఉంటుందన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



గడ్డం ప్రకాశ్‌రావు

కూకట్‌పల్లి, జూన్ 8(ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతిచెందిన ఘటన బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాలానగర్ పీఎస్ పరిధిలోని పాపయ్యయాదవ్‌నగర్‌లో నివాసం ఉంటున్న గడ్డ ప్రకాశ్‌రావు (45) ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. శనివారం రాత్రి వాంతులు కావడంతో కుటుంబ సభ్యులు వెంటనే సమీపంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు చెప్పారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మృతదేహాన్ని పోస్ట్‌మార్టమ్‌కు తరలించిన పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మురుగు సమస్య పరిష్కారానికి పనులు చేయించిన అనంతరం పరిశీలిస్తున్న రవియాదవ్


బీఆర్ఎస్ నాయకుడి చొరవతో మురుగు సమస్యకు పరిష్కారం

గచ్చిబౌలి, జూన్ 8(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీలో పేదలు నివాసం ఉంటున్న ప్రాంతాల్లో తాగునీరు కలుషితమవుతుందని ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడంతో బీఆర్ఎస్ నాయకుడు రవియాదవ్ ముందుకు వచ్చి సొంత నిధులతో సమస్యను పరిష్కరించారు. ఆదివారం సమస్యలు ఉన్న ప్రాంతాలను ఆయన పరిశీలించారు. చాలాకాలంగా మురుగునీరు పారుతుండటంతో దోమల బెడద ఉందని, తాగునీరు కలుషితమవుతోందని స్థానికులు చెప్పారు. దీంతో రవియాదవ్ చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రవికుమార్ స్థానిక నాయకులు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

సామాన్యులపై ఫీజుల భారం

ప్రైవేట్ స్కూళ్ల దోపిడీతో ప్రజల్లో ఆందోళన

● జూన్ నెల వచ్చిందంటే భయపడాల్సిన పరిస్థితి
● ప్రభుత్వ స్కూళ్లలో సౌకర్యాల లేమితో ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గు
● ప్రజల అవసరాన్ని అవకాశంగా మార్చుకుని భారీ స్థాయిలో దోపిడీ
● పట్టించుకోని పాలకులు, అధికారులు
● తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు



ఓ దుకాణంలో అమ్మకానికి ఉంచిన స్కూల్ యూనిఫాంలు

ఖేల్‌కాలనీ, జూన్ 8(ఆంధ్రజ్యోతి): జూన్ నెల వచ్చిందంటే సామాన్యులకు దడ మొదలవుతుంది. స్కూల్ ఫీజులు, పుస్తకాలు, డొనేషన్‌లు తల్లిదండ్రులకు భారంగా మారుతున్నాయి. త్వరలో పాఠశాలలు తిరిగి ప్రారంభం కానున్న నేపథ్యంలో పుస్తకాలు, యూనిఫాంలు, బ్యాగులు ఇతర స్టేషనరీ కొనుగోళ్లలో శేరిలింగంపల్లి పరిధిలోని దుకాణాలు కిటకిటలాడుతున్నాయి. గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుతం 20 శాతం వరకు ధరలు పెరగడంతో తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. మరోవైపు ఫీజులు కట్టాలని, విద్యాసామగ్రిని పాఠశాలలోనే కొనుగోలు చేయాలంటూ తల్లిదండ్రులకు పాఠశాలల నుంచి మెసేజ్‌లు వస్తుండడంతో పేద, మధ్యతరగతి కుటుంబాల్లో ఆందోళన నెలకొంది. కొత్త పుస్తకాలు, యూనిఫాం కొనాలంటూ ఒత్తిడి చేస్తుండటంతో భారం పడుతోంది. ఏటా విద్యా సంవత్సరం జూన్ 12న ప్రారంభమైనా నెలంతా హడావిడి నెలకొంటుంది. ఏడాది అంతా దాచుకున్న సొమ్ము ఒక్క జూన్ మాసంలోనే ఆవిరైపోతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నర్సరీ నుంచే రూ.వేలల్లో ఖర్చులు..

నర్సరీ మొదలుకుని డిగ్రీ ఆపై ఉన్నత చదువులు చదివే పిల్లలుంటే ఆ కుటుంబానికి విద్యాపరమైన ఖర్చులు భారంగా మారుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సదుపాయాలు లేకపోవడంతో గత్యంతరం లేక ప్రైవేటు విద్యా సంస్థలను ఆశ్రయిస్తున్నారు. వారి బలహీనతను ఆసరాగా చేసుకుని పలు ప్రైవేటు పాఠశాలలు వివిధ రూపాల్లో వసూళ్లకు పాల్పడుతున్నాయి. అడ్మిషన్ ఫీజు, స్కూల్ ఫీజు, పుస్తకాలు, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, బిల్డింగ్ డెవలప్‌మెంట్ ఫీజు, ట్రాన్స్‌పోర్టులంటూ రూ.లక్షన్నర వరకు వసూలు చేస్తున్నారు. దీనికి అదనంగా షూస్, స్టేషనరీ, లంచ్‌బాక్స్‌లు, వాటర్‌బాటిళ్లు ఇలా అదనపు ఖర్చులు పెరిగిపోతున్నాయి. వసతి గృహాల్లో ఉంటే హాస్టల్ ఫీజు అదనంగా భరించాల్సిందే.

యథేచ్ఛగా నిబంధనల ఉల్లంఘన..

చిన్నపాటి గుర్తింపు లభిస్తే చాలు.. ఇక కార్పొరేట్ తరహాలో పలు పాఠశాలలు ఫీజులు వసూలు చేస్తున్నాయి. నిబంధనలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తూ విద్యావ్యాపారం కొనసాగుతోంది. పాఠశాలల్లో ఫీజులు కార్పొరేట్ తరహాలో పెంచేస్తున్నారు. అప్లికేషన్ వెయ్యి రూపాయల నుంచి రెండు వేల వరకు, అడ్మిషన్ ఫీజు రూ.20 వేలు, మెంబర్‌షిప్ పేరిట రూ.పది వేలు, ప్రత్యేక ఫీజంటూ రూ.మూడు వేలు, రకరకాల దరఖాస్తుల పేరిట ఫీజులు వసూలు చేస్తుండడంతో నర్సరీలో చేర్పాలంటే లక్ష రూపాయల పైనే ఖర్చవుతోంది. దీంతో సాధారణ కుటుంబాల నుంచి మధ్య తరగతి, ఉద్యోగుల వరకు గుబులు నెలకొంటుంది.

నామమాత్రపు సౌకర్యాలు..

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కార్పొరేట్ పాఠశాలలతో పాటు మధ్యస్థాయి పాఠశాలలు వందకు పైగా ఉన్నాయి. నామమాత్రపు సౌకర్యాలు కల్పిస్తూ పాఠశాలలను నడుపుతున్నారు. కొన్ని పాఠశాలల్లో సరైన క్రీడామైదానాలు, ల్యాబ్‌లు, ఆడిటోరియం లేవు. అయినప్పటికీ కార్పొరేట్ పాఠశాలలతో సమానంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. దీనిపై విద్యాశాఖ కనీస చర్యలు చేపట్టకపోవడం, తనిఖీలు నిర్వహించకపోవడంతో ప్లేస్కూల్స్ నుంచి మధ్యమ పాఠశాలల్లో రూ.లక్షల్లో ఫీజులు వసులు చేస్తున్నారు. బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని పలు పాఠశాలల్లో జరవరి నుంచే అడ్మిషన్‌ల హడావిడి ప్రారంభించి మార్చిలోనే ఈ ప్రక్రియను పూర్తిచేశారు. టౌన్‌షిప్‌లో గల అన్ని పాఠశాలలను యాజమాన్యం నిర్మించింది. క్రీడామైదానాలు కల్పించింది. అయినప్పటికీ పలు సీబీఎస్ఈ పాఠశాలలు రూ.వేలల్లో ఫీజులు వసూలు చేస్తున్నాయి. నో అడ్మిషన్ బోర్డులు ఏర్పాటు చేసి అంతర్గతంగా సీట్లను అమ్ముకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. విద్యా వ్యాపారంపై పలువురు మేధావులు, విద్యావేత్తలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నప్పటికీ పాలకుల్లో, అధికారుల్లో ఎలాంటి మార్పు రావడం లేదు.



విక్రయాలకు సిద్ధంగా ఉన్న పుస్తకాలు

6 లక్షల మొక్కలు సిద్ధం

● శేరిలింగంపల్లి జోన్ పరిధిలో నాటేందుకు చర్యలు
● త్వరలోనే వనమహోత్సవం ప్రారంభం

గచ్చిబౌలి, జూన్ 8(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని అన్ని సర్కిళ్లల్లో నిర్వహించన్ను వనమహోత్సవంలో భాగంగా నాటేందుకు 6 లక్షల మొక్కలు సిద్ధంగా ఉన్నాయని జోన్ ఇన్‌చార్జి డిప్యూటీ డైరెక్టర్ మహ్మద్ హుస్సేన్ తెలిపారు. మొక్కలు నాటేందుకు అవసరమైన ప్రణాళికలను ఇప్పటికే సిద్ధం చేశామన్నారు. రోడ్లకు ఇరువైపులా, డివైడర్ మధ్యలో నాటేందుకు పూల మొక్కలు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పార్కులు, ఖాళీస్థలాల్లో మొక్కలు నాటుతామని, వర్షాలు ప్రారంభం కాగానే ఈ ప్రక్రియ ప్రారంభమతుందని చెప్పారు. ఏడాది పాటు వనమహోత్సం కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఆసక్తి గల ప్రజలు, సంక్షేమ సంఘాల వారు మొక్కలు నాటాలనుకుంటే వారికి పూర్తి ఉచితంగానే ఇవ్వనున్నట్లు తెలిపారు. అయితే అందుకోసం ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



నల్లగండ్లలోని నర్సరీలో సిద్ధంగా ఉన్న మొక్కలు

సర్కిళ్లవారీగా నాటే మొక్కలు ఇలా..

సర్కిల్ పేరు	పెద్ద మొక్కలు	చిన్న మొక్కలు	మొత్తం
యూసుఫ్‌గూడ	9500	45,500	55,000
శేరిలింగంపలి	43,800	2,26,200	2,70,000
చందానగర్	55,835	1,39,165	1,95,0000
పటాన్‌చెరువు	40,000	40,000	80,000
అన్ని సర్కిల్స్ కలిపి	1,49,135	4,50,865	6,00000

అక్రమంగా తరలిస్తున్న డిఫెన్స్ మద్యం పట్టివేత

● ఇద్దరు నిందితుల అరెస్ట్
● రూ.2.30 లక్షల విలువైన మద్యం స్వాధీనం

హైదరాబాద్ సిటీ, జూన్ 8(ఆంధ్రజ్యోతి): ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా తరలించి నగరంలో విక్రయిస్తున్న నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్‌పై ఎక్సైజ్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. అక్రమంగా విక్రయిస్తున్న లిక్కర్‌ను సీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో డిఫెన్స్ (ఆర్మీ) మద్యాన్ని అక్రమంగా తరలించి గుట్టుగా విక్రయిస్తున్న ముఠాను ఆదివారం ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి కారు సహా.. రూ. 2.30లక్షల విలువైన 115 బాటిళ్ల డిఫెన్స్ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. డిఫెన్స్ క్యాంటీన్ నుంచి తీసుకొచ్చిన మద్యాన్ని శేరిలింగంపల్లి హఫీజ్‌పేట్ మీదుగా అక్రమంగా తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుకున్న శంషాబాద్ సీఐ ప్రవీణ్ కుమార్ సిబ్బందితో కలిసి దాడిచేశారు. కారులో మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 2.30లక్షల విలువైన మద్యం స్వాధీనం చేసుకున్నారు. చాకచక్యంగా వ్యవహరించి నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌ను అడ్డుకున్న సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, గణేష్, శేఖర్ టీమ్‌ను ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం, డిప్యూటీ కమిషనర్ దశరథ్ అభినందించారు.



ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లు, చిత్రంలో నిందితులు



బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్



హాజరైన మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్ తదితరులు

ఘనంగా వెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

కూకట్‌పల్లి, జూన్ 8(ఆంధ్రజ్యోతి): మూసాపేట డివిజన్ పాండురంగానగర్ వెంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయంలో నిర్వహించిన స్వామివారి కల్యాణోత్సవంలో కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ బీజేపీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బుచ్చయ్య, ఈవో సుధాకర్, బీజేపీ నాయకులు స్వామి, విజయభవాని, సద్గుణరెడ్డి, మల్లేశ్‌గౌడ్, రమేశ్‌నాయర్, శోభరాజన్ తదితరులు పాల్గొన్నారు. ఈ బ్రహ్మోత్సవాలకు మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయన్ను ఘనంగా సత్కరించారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 8(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 21, వంకాయ 23, బెండకాయ 45, పచ్చి మిర్చి 40, బజ్జి మిర్చి 25, కాకరకాయ 38, బీరకాయ 40, క్యాబేజీ 15, బీన్స్ 90, క్యారెట్ 38, గోబి పువ్వు 28, దొండకాయ 21, చిక్కుడుకాయ 65, గోరు చిక్కుడు 40, బీట్‌రూట్ 21, క్యాప్సికం 60, ఆలుగడ్డ 24, కీర 23, దోసకాయ 18, సొరకాయ 12, పొట్లకాయ 23, కంద 50, ఉల్లిపొరక 55, ఉల్లిగడ్డ 20, మామిడి కాయ 15-20, అరటికాయ 9-11, చామగడ్డ 31, ముల్లంగి 4-5, చిలగడ దుంప 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 30-40, మునగకాయలు 5-6, పచ్చిబఠాణీ 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 55, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 60, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఈరోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

ఇంజనీరింగ్ అధికారుల సమాచారం

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 8(ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో ఇంజనీరింగ్ పనుల కోసం అధికారులను వార్డు కార్యాలయాలు లేదా సర్కిల్ కార్యాలయాల్లో కలిసి విన్నవించవచ్చు. మీ వార్డు పరిధిలో ప్రధాన రోడ్లతో పాటు గల్లీల్లో రోడ్లు వేయలేదా? గుంతలు పడి ఉన్నాయా? రోడ్లపై నీరు నిలుస్తుందా? ఎవరైనా వ్యక్తిగత పనుల కోసం రోడ్లను తవ్వుతున్నారా? ఇలాంటివి ఏం ఉన్నా ఫోన్‌లోనూ అధికారులకు సమాచారం అందించి వాటికి పరిష్కారం ఎప్పటిలోగా చూపుతారో అడిగి తెలుసుకోవచ్చు.

కూకట్‌పల్లి సర్కిల్..

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డి.గోవర్ధన్ గౌడ్	9154299633
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జి.నిఖిల్ రెడ్డి	9701365524
ఓల్డ్‌బోయిన్‌పల్లి, జి.ఆశా, ఏఈ	7331189482
బాలానగర్, సీహెచ్ సునీల్ కుమార్, ఏఈ	7331170683
కూకట్‌పల్లి, కె.సాయి ప్రసన్న, ఏఈ	7995007398
వివేకానందనగర్, ఆర్.నిఖిల్, ఏఈఈ	9948152336
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్.రమేష్	9909732030
హైదర్‌నగర్, శీలం రాజీవ్, ఏఈఈ	7995009083
ఆల్విన్‌కాలనీ, ఎస్.శరవాణి, ఏఈ	7337557252

మూసాపేట్ సర్కిల్..

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రమేష్-	9949994029
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, బానోత్ శంకర్	8897507965
కేపీహెచ్‌బీ, ముడావత్ రంజిత్, ఏఈ	7337367270
బాలాజీనగర్, వర్షిణి, ఏఈఈ	9381121636
అల్లాపూర్, ముడావత్ రంజిత్, ఏఈ	7337367270
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, స్రవంతి	9701362691
మూసాపేట్, శైలజ, ఏఈఈ	9347357473
ఫతేనగర్- పొడుగు రాధాకృష్ణ, ఏఈఈ	9703896873

అర్హులందరికీ రేషన్ పంపిణీ చేస్తాం

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 8(ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ రేషన్ పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని బాలానగర్ సివిల్ సప్లై ఏసీఎస్‌వో కల్యాణ్ ఓ ప్రకటనలో తెలిపారు. మూడు నెలల రేషన్ ఒకేసారి ఇస్తున్నామని, లబ్ధిదారులు బియ్యం తీసుకునేందుకు బారులు తీరాల్సిన అవసరం లేదన్నారు. ఈ నెల 30వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ఇచ్చేలా ఆదేశాలు ఇచ్చామన్నారు. గతంలో ఉన్న కార్డుదారులతో పాటు కొత్తగా ఆన్‌లైన్‌లో పేర్లు వచ్చిన వారికి కూడా బియ్యం ఇస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా హిందూ సామ్రాజ్య శోభాయాత్ర



శోభాయాత్రలో పాల్గొన్న నాయకులు

నిజాంపేట్ , జూన్ 8(ఆంధ్రజ్యోతి): హిందూ సామ్రాజ్య దినోత్సవం సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్‌లో హిందూ సంఘాల ఆధ్వర్యంలో శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ప్రగతినగర్ మూడు కోతుల బొమ్మల సెంటర్ నుంచి వివిధ రహదారుల మీదుగా నిర్వహించిన ఈ యాత్రలో వివిధ సంస్థలు, పార్టీలకు చెందిన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎంఎస్ రాజు మాట్లాడుతూ, భారత దేశంలో హిందువులందరూ అరబ్ మొగల్ మతోన్మాద ఇస్లామ్ పాలకుల దారుణాలకు దిక్కు తోచని స్థితిలో ఉన్నప్పుడు ఆశాకిరణంలా జన్మించిన ఛత్రపతి శివాజీ మహరాజ్, హిందూ మహా సామ్రాజ్య పట్టాభిషిక్తుడైన జేష్ఠ శుద్ధ త్రయోదశ రోజున మన దేశమంతా హిందూ సామ్రాజ్య దేశంగా జరుపు కుంటారన్నారు. ఈ కార్యక్రమంలో మధు, సుబ్బారావు, సత్య కాటేపల్లి, చక్రధర్, లక్ష్మి రామారావు, భిక్షపతి, శేషారావు, నరేంద్రచౌదరి, భారతి, శిల్ప, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



వృద్ధురాలి ఆరోగ్య సమస్యలను తెలుసుకుంటున్న డాక్టర్

పేదలకు సేవలందించడమే లక్ష్యం

పేట్‌బషీరాబాద్, జూన్ 8(ఆంధ్రజ్యోతి): పేదలకు సేవలందించడమే రవి తేజ ఫౌండేషన్ లక్ష్యమని వ్యవస్థాపక అధ్యక్షుడు జి. వెంకటేష్‌ముదిరాజ్ అన్నారు. రంగారెడ్డినగర్ డివిజనలోని పంచశీల కాలనీలో రవి తేజ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రివైవ్ ఆస్పత్రి నేతృత్వంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎం. రాజేశ్వర్, సూర్యనారాయణ, రమణారెడ్డి, రమేష్, ప్రభాకర్, డాక్టర్లు రవికుమార్, సాయిబాబా పాల్గొన్నారు.

● ఆదర్శనగర్ కమ్యూనిటీహాల్లో ఆమ్‌పోలిన్ ఇండియా ఆధ్వర్యంలో ఆదివారం చెవి, వినికిడి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు వినికిడి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి వినికిడి పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు. కార్యక్రమంలో ఆదర్శనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



రైతుకు ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న సినీనటులు బాబూమోహన్, కవిత

పంట మార్పిడి విధానం ఎంతో మేలు

● సినీనటుడు బాబూమోహన్

పేట్‌బషీరాబాద్, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): పంట మార్పిడి విధానంతో రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని మాజీ మంత్రి, సినీనటుడు బాబూమోహన్ అన్నారు. కొంపల్లి పురపాలక సంఘంలోని సుందర్ ఎడ్యుకేషనల్ అకాడమీలో రైతుల సాంస్కృతిక ఉత్సవం ఏరువాక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయనతో పాటు సినీనటి కవిత, సహాయ కమిషనర్ డాక్టర్ చక్రపాణి, బిగ్‌బాస్ ఫేమ్ ప్రశాంత్‌లు ముఖ్య అతిథిలుగా హాజరై ప్రసంగించారు. రైతులు ఎప్పుడూ ఒకే రకమైన పంట సాగుచేస్తే భూమిలో సారం క్రమంగా క్షీణించి దిగుబడులు తగ్గుతాయన్నారు. పంట మార్పిడి విధానంతో నేలలో పోషకాలు వృద్ధి చెందుతాయని, తద్వారా దిగుబడి పెరుగుతుందన్నారు. రైతులు మనకు అత్యంత ముఖ్యమైన వారని, వారి కృషి సేవలను గుర్తించడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. అంతకు ముందు సెయింట్ ఆంథోని స్కూల్ విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు, జిల్లాల్లో ఎంపిక చేసిన 60 మంది రైతులను సన్మానించి, ప్రశంసా పత్రాలు, అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో సుందర్ ఎడ్యుకేషనల్ అకాడమీ చైర్మన్ సుందర్‌రాజు, నవ నిర్మాణ ఫౌండేషన్ సభ్యులు రాంబాబు, రైతులు పాల్గొన్నారు.



అడ్డదారుల్లో వస్తున్న వాహనదారులను వెనక్కి పంపుతున్న ట్రాఫిక్ సిబ్బంది

చలాన్లు విధించినా తీరు మారదాయె!

● హైవేపై అడ్డదారుల్లోనే ప్రయాణం

● ప్రమాదాల బారిన వాహనదారులు

పేట్‌బషీరాబాద్, జూన్ 8(ఆంధ్రజ్యోతి): అడ్డదారుల్లో వాహనాలను నడపవద్దని పోలీసులు ఎంత చెప్పినా వినకుండా కొందరు అడ్డదారుల్లోనే వెళ్తున్నారు. సుచిత్ర నుంచి మేడ్చల్ వరకు ఫ్లైఓవర్ పనులు జరుగుతున్నాయి. పనులు జరుగుతున్న ప్రాంతాల పరిధిలో ట్రాఫిక్‌ను మళ్లించేందుకు పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేశారు. అయితే, దూరం నుంచి తిరిగి రావల్సి వస్తుందనే ఉద్దేశంతో కొందరు వాహనదారులు జాతీయ రహదారి-44పైనే అడ్డదిడ్డంగా వెళ్తున్నారు. ఇది గమనించిన పోలీస్ సిబ్బంది వారిని నివారించినా వినకుండా అలాగే రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో హైవే పై వస్తున్న వాహనాలు సడన్ బ్రేక్ వేయడంతో వెనుక నుంచి వచ్చే వాహనాలు ఒకదానికొకటి ఢీకొని ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డుపై అడ్డదిడ్డంగా వెళ్తున్న వాహనదారులను ఫొటోలను తీసి, చలాన్లు విధిస్తున్నా వాహనదారులు తీరులో మార్పు రావడం లేదు. అడ్డదారుల్లో ప్రయాణిస్తున్నవాహనదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

అధికారుల సమన్వయ లోపం
ప్రజలకు శాపం!

రోడ్డు పనులు ప్రారంభించి వదిలేసిన అధికారులు
రాకపోకలకు జనం అవస్థలు

కుత్బుల్లాపూర్, జూన్ 8 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో అధికారుల మధ్య సమన్వయ లోపంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. సర్కిల్ ఇంజినీరింగ్ విభాగం, జలమండలి అధికారులు ఒకరితో ఒకరు సంబంధం లేనట్టు వ్యవహరిస్తున్నారు. ముందు వారు పని చేస్తే మిగతా పనులు తాము పూర్తి చేస్తామనే ధోరణిలో వ్యవహరిస్తున్నారు.

● కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని వాజ్‌పాయి నగర్‌లో ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న సమయంలో సీసీ రోడ్లు వేయగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక తాగునీటి పైప్‌లైన్ పనుల పేరుతో రోడ్లను తవ్వేశారు. దాదాపు ఐదేళ్ల క్రితం పనులు చేసి ప్యాచ్ వర్క్‌లను చేయకపోవడంతో నిత్యం స్థానికులు ఇబ్బందులకు గురయ్యేవారు. అయితే ఈ సమస్యపై 'ఆంధ్రజ్యోతి' వరుస కథనాలను ప్రచురించడంతో జీహెచ్‌ఎంసీ అధికారులు ఎట్టకేలకు నెల రోజుల క్రితం స్పందించారు. దాదాపుగా రూ.10 లక్షల నిధులతో కొత్త సీసీ రోడ్డును వేసేందుకు శ్రీకారం చుట్టారు. పాత రోడ్డును పూర్తిగా తవ్వించి కంకర వేసి చదును చేశారు.



శిథిలమైన పాత రోడ్డు (ఫైల్)



కంకరపోసి వదిలేయడంతోప్రస్తుతం నడిచేందుకు వీలు లేకుండా ఉన్న రోడ్డు

డీసీ వివరణ: కాగా, ఈ సమస్యపై కుత్బుల్లాపూర్ సర్కిల్ డీసీ నర్సింహను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా, అధికారులంతా సమన్వయంతోనే పని చేస్తున్నారని, వారితో చర్చించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులు చేయిస్తానని తెలిపారు.

జలమండలి నిర్లక్ష్యంతో...

జలమండలి అధికారుల నిర్లక్ష్యంగా తాగునీటి పైప్‌లైన్ వేయడంతో కొందరికి సరిగా నీటి సరఫరా కావడం లేదు. తాగునీటి వ్యవస్థను సరి చేసి రోడ్డును వేస్తే బాగుంటుందని, ఒకవేళ సీసీ వేస్తే మళ్లీ తవ్వాల్సి వస్తోందని జీహెచ్‌ఎంసీ అధికారులకు స్థానికులు తెలిపారు. ఇరు శాఖల అధికారులు సమన్వయంగా పని చేసి సదరు సమస్యను పరిష్కరించాలి. అయితే, తాగునీటి సమస్యను వారు పూర్తి చేస్తే తాము రోడ్డు వేయిస్తామని, అప్పటి వరకు అలాగే కంకర వేసిన రోడ్డునే వదిలేస్తామని జీహెచ్‌ఎంసీ అధికారులు చెప్తున్నారని స్థానికులు అంటున్నారు. ఇరువురి మధ్య ఏదో వైరం నడుస్తోందని, అందుకే వారు సమన్వయంగా పని చేయడం లేదనే విమర్శలు వస్తున్నాయి. వర్షాకాలం ప్రారంభమైతే తమ పరిస్థితి ఏమిటని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్న నాలుకకు మందేస్తే కొండ నాలుక ఊడిన చందంగా మారిందని, గుంతలుగా మారిన పాత రోడ్డైనా కాస్త బాగుండేవని, ఇప్పుడు కంకరపోసి వదిలేయడంతో నడిచేందుకు కూడా వీల్లేకుండా పోయిందని వాపోతున్నారు. ఏదేమైనా ఇరు శాఖల ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

362 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు

● ఐటీ కారిడార్‌లో అత్యధికంగా నమోదు

హైదరాబాద్ సిటీ, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వారం రోజుల వ్యవధిలో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్‌లో 362 మందిపై కేసులు నమోదయ్యాయి. ఐటీ కారిడార్ చుట్టు పక్కల ప్రాంతాల్లోనే ఎక్కువ మంది మద్యం తాగి వాహనాలు నడుపుతున్నట్లు తనిఖీల్లో వెల్లడవుతోంది. కమిషనరేట్ పరిధిలో మొత్తం 16 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లు ఉండగా, ఆయా స్టేషన్‌ల పరిధిలో ప్రత్యేకంగా నిర్వహించిన తనిఖీల్లో 362 కేసులు నమోదయ్యాయని సైబరాబాద్ పోలీసులు తెలిపారు. తనిఖీల్లో 260 ద్విచక్ర వాహనాలు, త్రిచక్ర వాహనాలు 24, కార్లు 73, 5 భారీ వాహనాల డ్రైవర్లు మద్యం తాగి డ్రైవింగ్ చేస్తున్నట్లు గుర్తించామని చెప్పారు. పట్టుబడిన వారిలో బీఏసీ(బ్లడ్ ఆల్కహాల్ కాన్సెంట్రేషన్) స్థాయి 35 ఎంజీ/100 ఎల్ నుంచి 200ఎంజీ/100 ఎంఎల్‌గా ఉందని, అదేవిధంగా 30 మందిలో 201ఎంజీ/100ఎంల్ నుంచి 200ఎంజీ/100ఎంఎల్‌గా ఉందని తెలిపారు. తనిఖీల్లో పట్టుబడిన వారిపై బీఎన్‌ఎస్ చట్టం 105 సెక్షన్ ప్రకారం కేసులు నమోదు చేసి, కోర్టులో హాజరుపరిచారు. మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో అత్యధికంగా 64 మంది, శంషాబాద్‌లో 42 మంది, షాద్‌నగర్, చేవెళ్ల పీఎస్ పరిధుల్లో 32, జీడిమెట్ల పరిధిలో 31 మంది చొప్పున మొత్తం 362 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు సైబరాబాద్ పోలీసులు వెల్లడించారు. మద్యం మత్తులో వాహనాలను నడపడం ప్రమాదకరమని, తనిఖీల్లో పట్టుబడితే పదేళ్ల వరకు జైలు శిక్షతో పాటు జరిమానా ఉంటుందన్నారు.

ఘనంగా హిందూ సామ్రాజ్య శోభాయాత్ర

నిజాంపేట్ , జూన్ 8(ఆంధ్రజ్యోతి): హిందూ సామ్రాజ్య దినోత్సవం సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్‌లో హిందూ సంఘాల ఆధ్వర్యంలో శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ప్రగతినగర్ మూడు కోతుల బొమ్మల సెంటర్ నుంచి వివిధ రహదారుల మీదుగా నిర్వహించిన ఈ యాత్రలో వివిధ సంస్థలు, పార్టీలకు చెందిన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎంఎస్ రాజు మాట్లాడుతూ, భారత దేశంలో హిందువులందరూ అరబ్ మొగల్ మతోన్మాద ఇస్లామ్ పాలకుల దారుణాలకు దిక్కు తోచని స్థితిలో ఉన్నప్పుడు ఆశాకిరణంలా జన్మించిన ఛత్రపతి శివాజీ మహరాజ్, హిందూ మహా సామ్రాజ్య పట్టాభిషిక్తుడైన జేష్ఠ శుద్ధ త్రయోదశ రోజున మన దేశమంతా హిందూ సామ్రాజ్య దేశంగా జరుపు కుంటారన్నారు. కార్యక్రమంలో మధు, సుబ్బారావు, సత్య కాటేపల్లి, చక్రధర్, లక్ష్మి రామారావు, భిక్షపతి, శేషారావు, నరేంద్రచౌదరి, భారతి, శిల్ప, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



శోభాయాత్రలో పాల్గొన్న నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

మోదీ చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

● ఎంపీ ఈటల రాజేందర్

పేట్‌బషీరాబాద్, జూన్ 8 (ఆంధ్రజ్యోతి) :మోదీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కొంపల్లి పురపాలక సంఘం పరిధిలోని ఏఎంగార్డెన్‌లో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యశాల ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ , నరేంద్ర మోదీ సమర్థవంతమైన నాయకత్వంలో ఎన్నో చారిత్రాత్మక విజయాలతో కేంద్ర ప్రభుత్వం 11 ఏళ్ల పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా యావత్తు దేశం ప్రధానమంత్రికి అభినందనలు తెలుపుతోందన్నారు. మోదీ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేర వేసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రజలు గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం తీరుకు విసుగు చెంది ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో బీజేపీని గెలిపించేందుకు ప్రజలు ఎదురు చూస్తునాన్నారు. మున్సిపల్ పరిధిలోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు బీజేపీ నాయకులు కృషి చేయాలని సూచించారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రకటించి 50 ఏళ్ల పూర్తి కావడం , జూన్ 23న డాక్టర్ శ్యామ్ ప్రకాష్ బలిదాన్ దివస్ తదితర అంశాలతో పాటు భవిష్యత్తు కార్యక్రమాల వివరాలను జిల్లా అధ్యక్షుడు డాక్టర ఎస్ . మల్లారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ ప్రధాన కార్యదర్శి దివాకర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి, రాష్ట్ర మాజీ బీసీ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి విఘ్నేశ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న డిఫెన్స్ మద్యం పట్టివేత

● ఇద్దరు నిందితుల అరెస్ట్

● రూ.2.30 లక్షల విలువైన మద్యం స్వాధీనం

హైదరాబాద్ సిటీ, జూన్ 8(ఆంధ్రజ్యోతి): ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా తరలించి నగరంలో విక్రయిస్తున్న నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌పై ఎక్సైజ్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. అక్రమంగా విక్రయిస్తున్న లిక్కర్‌ను సీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో డిఫెన్స్ (ఆర్మీ) మద్యాన్ని అక్రమంగా తరలించి గుట్టుగా విక్రయిస్తున్న ముఠాను ఆదివారం ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి కారు సహా.. రూ. 2.30లక్షల విలువైన 115 బాటిళ్ల డిఫెన్స్ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. డిఫెన్స్ క్యాంటీన్ నుంచి తీసుకొచ్చిన మద్యాన్ని శేరిలింగంపల్లి హఫీజ్‌పేట్ మీదుగా అక్రమంగా తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుకున్న శంషాబాద్ సీఐ ప్రవీణ్ కుమార్ సిబ్బందితో కలిసి దాడిచేశారు. కారులో మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.

వారి వద్ద నుంచి రూ. 2.30లక్షల విలువైన మద్యం స్వాధీనం చేసుకున్నారు. చాకచక్యంగా వ్యవహరించి నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌ను అడ్డుకున్న సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, గణేష్, శేఖర్ టీమ్‌ను ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం, డిప్యూటీ కమిషనర్ దశరథ్ అభినందించారు.



ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లు, చిత్రంలో నిందితులు

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



కూకట్‌పల్లి, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతిచెందిన ఘటన బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాలానగర్ పీఎస్ పరిధిలోని పాపయ్యయాదవ్‌నగర్‌లో నివాసం ఉంటున్న గడ్డ ప్రకాశ్‌రావు (45) ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. శనివారం రాత్రి వాంతులు కావడంతో కుటుంబ సభ్యులు వెంటనే సమీపంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు చెప్పారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మృతదేహాన్ని పోస్టుమార్టమ్‌కు తరలించిన పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రింగురోడ్డులో పార్కింగ్‌తో అవస్థలు

కుత్బుల్లాపూర్, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మానగర్ రింగురోడ్డులో వాహనాల పార్కింగ్‌లతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రధానంగా ఎంఎస్‌రెడ్డినగర్ వైపు వెళ్లే రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన చాయ్ డబ్బాలు, బ్యాంక్‌కాలనీ వైపు వెళ్లే రోడ్డుపై ఆటోలను ఇష్టానుసారంగా నిలుపుతున్నారని, రాకపోకలు సాగించేందుకు ఇబ్బందిగా మారిందని ప్రయాణికులు చెప్తున్నారు. క్రమ పద్ధతిలో వాహనాలను నిలిపేలా, రోడ్డుపై నిలుపకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ప్రజలు కోరుతున్నారు.



రోడ్డుపై నిలిపిన వాహనాలు

నత్తనడక పనులతో అవస్థలు

● 9 నెలలుగా కొనసాగుతున్న పైప్‌లైన్ పనులు

● రాకపోకలకు వాహనదారుల ఇక్కట్లు

పేట్‌బషీరాబాద్, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి నగర్ డివిజన్‌లోని గాంధీనగర్ పారిశ్రామికవాడలో ఎస్‌పీ-4 డ్రెయిన్ పైప్‌లైన్ పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. అధికారుల పర్యవేక్షణాలోపం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా తొమ్మిది నెలలుగా పనులు కొనసాగుతూనే ఉన్నాయి. పారిశ్రామికవాడలోని ప్రధాన రోడ్లపై ప్రతి సంవత్సరం వర్షాకాలంలో వరద చేరి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో 2024 ఆగస్టులో రూ.కోటి 65 లక్షలతో ఈ పైప్‌లైన్ పనులకు శ్రీకారం చుట్టారు. ఐడీపీఎల్ చౌరస్తా నుంచి జగద్గిరిగుట్ట వరకు గల రహదారిలోని ఎర్రగోడల నుంచి గిరినగర్ అమ్మవారి ఆలయం వరకు, ప్లాటు నెంబరు 113 నుంచి 87 వరకు నీలు ఇండస్ట్రీస్ నుంచి ఎస్వీ ఎంటర్ ప్రైజెస్ వరకు, ప్లాటు నెంబరు 58 నుంచి 61 వరకు మెక్ కాంపోనెట్స్ గ్రీన్ అక్వా ప్రైవేట్ లిమిటెడ్ వరకు, గాంధీనగర్‌లోని మరికొన్ని ప్రాంతాల వరకు పైప్‌లైన్ పనులను మూడు నెలల్లో పూర్తి చేసేందుకు టీజీఐఐసీ అధికారులు కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించారు. అయితే, 9 నెలలుగా జరుగుతూనే ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో పైప్‌లైన్లు వేసి, మ్యాన్‌హోల్స్ నిర్మించ లేదు. మరికొన్ని ప్రాంతాల్లో పైప్‌లైన్ వేయలేదని పారిశ్రామికవేత్తలు ఆరోపిస్తున్నారు. దీంతో పైప్‌లైన్‌ల కోసం తీసిన గుంతల మట్టి, ఇతర కాంక్రీట్ వ్యర్థాలు ప్రధాన రోడ్డుపైనే గుట్టలుగా ఉండడంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బందిగా మారింది. మరోవైపు మ్యాన్‌హోల్‌కు మూతలు ఏర్పాటు చేయకపోవడం ప్రమాదకరంగా మారింది. ఇప్పటికైనా వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు పనులను త్వరగా పూర్తి చేసేలా చూడాలని పలువురు కోరుతున్నారు.



ప్రధాన రహదారి పక్కనే తవ్వి పడేసిన మట్టి



..పనులు జరుగుతున్న ప్రాంతం



బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్

ఘనంగా వెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

కూకట్‌పల్లి, జూన్ 8(ఆంధ్రజ్యోతి): మూసాపేట డివిజన్ పాండురంగానగర్ వెంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయంలో నిర్వహించిన స్వామివారి కల్యాణోత్సవంలో కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ బీజేపీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బుచ్చయ్య, ఈవో సుధాకర్, బీజేపీ నాయకులు స్వామి, విజయభవాణి, సద్గుణరెడ్డి, మల్లేశ్‌గౌడ్, రమేశ్‌నాయర్, శోభరాజన్ తదితరులు పాల్గొన్నారు. ఈ బ్రహ్మోత్సవాలకు మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయన్ను ఘనంగా సత్కరించారు.

నాలాల్లో వ్యర్థాలతో దోమల విజృంభణ

● ఫాగింగ్‌పై సిబ్బంది నిర్లక్ష్యం

● అనారోగ్యం పాలవుతున్న సమీప కాలనీల ప్రజలు

కుత్బుల్లాపూర్, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని నాలాలు, వరద నీటి కాలువల పరిసర ప్రాంతాల ప్రజలు దోమలతో ఇబ్బందులకు గురవుతున్నారు. ఓపెన్ నాలాల్లో చెత్త కుప్పలు పేరుకుపోవడంతో పాటు పిచ్చి మొక్కలు పెరగడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. నాలా సమీప కాలనీలు, బస్తీలలో ఫాగింగ్ చేయకపోవడంతో సమస్య మరింత తీవ్రతరమైందని ప్రజలు ఆరోపిస్తున్నారు. సాయంత్రం 5 నుంచి ఉదయం 6 గంటల వరకు దోమలు విజృంభిస్తూ తమ రక్తాన్ని పీల్చేస్తున్నాయని, దోమల వల్ల అనారోగ్యానికి గురవుతున్నామని, రాత్రిపూట దోమల వల్ల కంటిమీద నిద్ర పట్టడం లేదని స్థానికులు వాపోతున్నారు.

● కుత్బుల్లాపూర్ సర్కిల్ పైభాగంలో ఉన్న ఫాక్స్ సాగర్ చెరువు నుంచి నాలా సుభాష్‌నగర్, రాఘవేంద్రకాలనీ, కుత్బుల్లాపూర్ గ్రామం, శ్రీనివాస్‌నగర్, మాణిక్యనగర్, మధుసూదన్‌రెడ్డినగర్, కల్పన సొసైటీ, పాపయ్యయాదవ్ నగర్ మీదుగా బాలానగర్ వైపు వెళ్తుంది. అదే విధంగా చింతల్ డివిజన్ లోని భగత్‌సింగ్‌నగర్, శివనగర్, గణేష్‌నగర్ మీదుగా మరో నాలా ఇదే నాలాలో కలుస్తుంది. ఈ నాలాలో పేరుకున్న వ్యర్థాలను సక్రమంగా తొలగించకపోవడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. నాలాల్లో యాంటీ లార్వా మందులను పిచికారీ చేయకపోవడం కూడా దోమల వృద్ధికి ఓ కారణంగా చెప్పుకోవచ్చు.

● ఇలా ఉండగా, ఫాగింగ్ చేసే సిబ్బంది సక్రమంగా విధులకు హాజరు కావడంలేదని, ఫాగింగ్ యంత్రాలు కూడా సక్రమంగా పని చేయడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. నాలా సమీప కాలనీల్లో ఫాగింగ్ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, సంబంధిత విభాగం ఉన్నతాధికారులు స్పందించి వ్యర్థాలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.



గణేష్‌నగర్-ద్వారకానగర్ నాలాలో పేరుకుపోయిన వ్యర్థాలు



శ్రీనివాస్‌నగర్ నాలాలో కూలిన చెట్టు

తొలగిస్తాం



చాలా ప్రాంతాల్లో నాలాల్లోని వ్యర్థాలను ఇప్పటికే తొలగించాం. సమస్య ఉన్న ప్రాంతంలో తక్షణమే తొలగిస్తాం. పరిసర ప్రాంతాల కాలనీలలో ఫాగింగ్ చేయించి దోమల బెడదను నివారిస్తాం.

నర్సింహ, కుత్బుల్లాపూర్ డీసీ

సామాన్యులపై ఫీజుల భారం

ప్రైవేట్ స్కూళ్ల దోపిడీతో ప్రజల్లో ఆందోళన

- జూన్ నెల వచ్చిందంటే భయపడాల్సిన పరిస్థితి
- ప్రభుత్వ స్కూళ్లలో సౌకర్యాల లేమితో ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గు
- ప్రజల అవసరాన్ని అవకాశంగా మార్చుకుని భారీ స్థాయిలో దోపిడీ
- పట్టించుకోని పాలకులు, అధికారులు
- తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు



ఓ దుకాణంలో అమ్మకానికి ఉంచిన స్కూల్ యూనిఫాంలు

నర్సరీ నుంచే రూ.వేలల్లో ఖర్చులు..

నర్సరీ మొదలుకుని డిగ్రీ ఆపై ఉన్నత చదువులు చదివే పిల్లలుంటే ఆ కుటుంబానికి విద్యాపరమైన ఖర్చులు భారంగా మారుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సదుపాయాలు లేకపోవడంతో గత్యంతరం లేక ప్రైవేటు విద్యా సంస్థలను ఆశ్రయిస్తున్నారు. వారి బలహీనతను ఆసరాగా చేసుకుని పలు ప్రైవేటు పాఠశాలలు వివిధ రూపాల్లో వసూళ్లకు పాల్పడుతున్నాయి. అడ్మిషన్ ఫీజు, స్కూల్ ఫీజు, పుస్తకాలు, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, బిల్డింగ్ డెవలప్‌మెంట్ ఫీజు, ట్రాన్స్‌పోర్టులంటూ రూ.లక్షన్నర వరకు వసూలు చేస్తున్నారు. దీనికి అదనంగా షూస్, స్టేషనరీ, లంచ్‌బాక్స్‌లు, వాటర్‌బాటిళ్లు ఇలా అదనపు ఖర్చులు పెరిగిపోతున్నాయి. వసతి గృహాల్లో ఉంటే హాస్టల్ ఫీజు అదనంగా భరించాల్సిందే.

ఖేల్‌కాలనీ, జూన్ 8(ఆంధ్రజ్యోతి): జూన్ నెల వచ్చిందంటే సామాన్యులకు దడ మొదలవుతుంది. స్కూల్ ఫీజులు, పుస్తకాలు, డొనేషన్‌లు తల్లిదండ్రులకు భారంగా మారుతున్నాయి. త్వరలో పాఠశాలలు తిరిగి ప్రారంభం కానున్న నేపథ్యంలో పుస్తకాలు, యూనిఫాంలు, బ్యాగులు ఇతర స్టేషనరీ కొనుగోళ్లలో శేరిలింగంపల్లి పరిధిలోని దుకాణాలు కిటకిటలాడుతున్నాయి. గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుతం 20 శాతం వరకు ధరలు పెరగడంతో తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. మరోవైపు ఫీజులు కట్టాలని, విద్యాసామగ్రిని పాఠశాలలోనే కొనుగోలు చేయాలంటూ తల్లిదండ్రులకు పాఠశాలల నుంచి మెసేజ్‌లు వస్తుండడంతో పేద, మధ్యతరగతి కుటుంబాల్లో ఆందోళన నెలకొంది. కొత్త పుస్తకాలు, యూనిఫాం కొనాలంటూ ఒత్తిడి చేస్తుండటంతో భారం పడుతోంది. ఏటా విద్యా సంవత్సరం జూన్ 12న ప్రారంభమైనా నెలంతా హడావిడి నెలకొంటుంది. ఏడాది అంతా దాచుకున్న సొమ్ము ఒక్క జూన్ మాసంలోనే ఆవిరైపోతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

యథేచ్ఛగా నిబంధనల ఉల్లంఘన..

చిన్నపాటి గుర్తింపు లభిస్తే చాలు.. ఇక కార్పొరేట్ తరహాలో పలు పాఠశాలలు ఫీజులు వసూలు చేస్తున్నాయి. నిబంధనలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తూ విద్యావ్యాపారం కొనసాగుతోంది. పాఠశాలల్లో ఫీజులు కార్పొరేట్ తరహాలో పెంచేస్తున్నారు. అప్లికేషన్ వెయ్యి రూపాయల నుంచి రెండు వేల వరకు, అడ్మిషన్ ఫీజు రూ.20 వేలు, మెంబర్‌షిప్ పేరిట రూ.పది వేలు, ప్రత్యేక ఫీజంటూ రూ.మూడు వేలు, రకరకాల దరఖాస్తుల పేరిట ఫీజులు వసూలు చేస్తుండడంతో నర్సరీలో చేర్చాలంటే లక్ష రూపాయల పైనే ఖర్చవుతోంది. దీంతో సాధారణ కుటుంబాల నుంచి మధ్య తరగతి, ఉద్యోగుల వరకు గుబులు నెలకొంటుంది.

నామమాత్రపు సౌకర్యాలు..

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కార్పొరేట్ పాఠశాలలతో పాటు మధ్యస్థాయి పాఠశాలలు వందకు పైగా ఉన్నాయి. నామమాత్రపు సౌకర్యాలు కల్పిస్తూ పాఠశాలలను నడుపుతున్నారు. కొన్ని పాఠశాలల్లో సరైన క్రీడామైదానాలు, ల్యాబ్‌లు, ఆడిటోరియం లేవు. అయినప్పటికీ కార్పొరేట్ పాఠశాలలతో సమానంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. దీనిపై విద్యాశాఖ కనీస చర్యలు చేపట్టకపోవడం, తనిఖీలు నిర్వహించకపోవడంతో ప్లేస్కూల్స్ నుంచి మధ్యమ పాఠశాలల్లో రూ.లక్షల్లో ఫీజులు వసులు చేస్తున్నారు. బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని పలు పాఠశాలల్లో జనవరి నుంచే అడ్మిషన్‌ల హడావిడి ప్రారంభించి మార్చిలోనే ఈ ప్రక్రియను పూర్తిచేశారు. టౌన్‌షిప్‌లో గల అన్ని పాఠశాలలను యాజమాన్యం నిర్మించింది. క్రీడామైదానాలు కల్పించింది. అయినప్పటికీ పలు సీబీఎస్ఈ పాఠశాలలు రూ.వేలల్లో ఫీజులు వసూలు చేస్తున్నాయి. నో అడ్మిషన్ బోర్డులు ఏర్పాటు చేసి అంతర్గతంగా సీట్లను అమ్ముకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. విద్యా వ్యాపారంపై పలువురు మేధావులు, విద్యావేత్తలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నప్పటికీ పాలకుల్లో, అధికారుల్లో ఎలాంటి మార్పు రావడం లేదు.



విక్రయాలకు సిద్ధంగా ఉన్న పుస్తకాలు

నేడు ప్రజావాణి

చందానగర్, జూన్ 8(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి ఎంతో ఉపయోగపడుతుందని, దీనిని ప్రజలు ఉపయోగించుకొని లబ్ధి పొందాలని చందానగర్ సర్కిల్ అధికారులు సూచించారు. సర్కిల్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు.రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే సత్వర పరిష్కారం ఉంటుందన్నారు.



మురుగు సమస్య పరిష్కారానికి పనులు చేయించిన అనంతరం పరిశీలిస్తున్న రవియాదవ్

బీఆర్ఎస్ నాయకుడి చొరవతో మురుగు సమస్యకు పరిష్కారం

గచ్చిబౌలి, జూన్ 8(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీలో పేదలు నివాసం ఉంటున్న ప్రాంతాల్లో తాగునీరు కలుషితమవుతుందని ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడంతో బీఆర్ఎస్ నాయకుడు రవియాదవ్ ముందుకు వచ్చి సొంత నిధులతో సమస్యను పరిష్కరించారు. ఆదివారం సమస్యలు ఉన్న ప్రాంతాలను ఆయన పరిశీలించారు. చాలాకాలంగా మురుగునీరు పారుతుండటంతో దోమల బెడద ఉందని, తాగునీరు కలుషితమవుతోందని స్థానికులు చెప్పారు. దీంతో రవియాదవ్ చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రవికుమార్ స్థానిక నాయకులు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో స్వాతి నక్షత్ర పూజలు

ఖేల్‌కాలనీ, జూన్ 8(ఆంధ్రజ్యోతి): జేష్ఠమాసం, స్వాతినక్షత్రం సందర్భంగా ఆదివారం లక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో విశేష పంచామృతాభిషేకం, అర్చనలు జరిగాయి. బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని వెంకటేశ్వర-యోగేశ్వర స్వామి ఆలయంలోని లక్ష్మీనరసింహస్వామి అంతరాలయంలో ఉదయం 108 సుగంధ నదీ జాలలతో కూడిన ద్రవ్యాలు, ఫలరసాలతో అభిషేకం నిర్వహించారు. వేదోక్త మహా పంచామృతాభిషేకం, తామర పువ్వులతో పుష్పార్చన, సుదర్శన సహిత లక్ష్మీనరసింహ హోమం, సాయంత్రం లక్ష్మీనరసింహ స్వామి దివ్య కల్యాణం కన్నుల పండువగా జరిపించారు.

ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు నివాళులు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 8(ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని ఆ పార్టీ కేపీహెచ్‌బీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. వారి మృతి నియోజకవర్గ ప్రజలతో పాటు పార్టీ నాయకులు, అభిమానులను తీవ్రంగా కలచివేసిందన్నారు. గోపీనాథ్ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలన్నారు.



సభ్యత్వ కార్డులను పంపిణీ చేస్తున్న ముమ్మారెడ్డి ప్రేమకుమార్ తదితరులు

జనసేన కార్యకర్తలకు సభ్యత్వ కార్డుల పంపిణీ

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 8(ఆంధ్రజ్యోతి): జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యత్వం పొందిన కార్యకర్తలు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5 లక్షలు ఇస్తామని ఆ పార్టీ కూకట్‌పల్లి నియోకవర్గ ఇన్‌చార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ అన్నారు. ఈ మేరకు కేపీహెచ్‌బీ ఐదో ఫేజ్‌లోని పార్టీ కార్యాలయంలో ఆదివారం సభ్యత్వం చేయించిన వాలంటీర్లు, జన సైనికులు, వీర మహిళలకు ఐడీ కార్డులను పంపిణీ చేశారు. నియోజకవర్గంలో మూడు వేలకు పైగా సభ్యత్వాలు చేయించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తల కృషి ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లా శంకర్, సలాది శంకర్, దొరబాబు, పోలెబోయిన శ్రీనివాస్, మత్తి శ్రీనివాస్, ప్రభు చైతన్య, పులగం సుబ్బు, భూశంకర్, రామకృష్ణ, వెంకటేశ్వరరావు, పాదం సూర్య, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.



బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ తదితరులు

ఘనంగా వెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

కూకట్‌పల్లి, జూన్ 8(ఆంధ్రజ్యోతి): మూసాపేట డివిజన్ పాండురంగానగర్ వెంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయంలో నిర్వహించిన స్వామివారి కల్యాణోత్సవంలో కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ బీజేపీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బుచ్చయ్య, ఈవో సుధాకర్, బీజేపీ నాయకులు స్వామి, విజయభవాణి, సద్గుణరెడ్డి, మల్లేశ్‌గౌడ్, రమేశ్‌నాయర్, శోభరాజన్ తదితరులు పాల్గొన్నారు. ఈ బ్రహ్మోత్సవాలకు మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయన్ను ఘనంగా సత్కరించారు.

మోదీ చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ఎంపీ ఈటల రాజేందర్

పేట్‌బషీరాబాద్, జూన్ 8(ఆంధ్రజ్యోతి): మోదీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎంపీ ఈటల రాజేందర్ బీజేపీ కార్యకర్తలకు సూచించారు. కొంపల్లి పురపాలక సంఘం పరిధిలోని ఏఎంగార్డెన్‌లో పార్టీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి ముఖ్య అతిథులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎన్నో చారిత్రాత్మక విజయాలతో కేంద్ర ప్రభుత్వం 11 ఏళ్ల పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా యావత్తు దేశం ఆయనకు అభినందనలు తెలుపుతోందన్నారు. మోదీ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనతో తెలంగాణ ప్రజలు విసుగు చెందారని, రాబోయే ఎన్నికల్లో బీజేపీని గెలిపించేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. మున్సిపల్ పరిధిలోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు బీజేపీ నాయకులు కృషి చేయాలని సూచించారు.

---

6 లక్షల మొక్కలు సిద్ధం

- శేరిలింగంపల్లి జోన్ పరిధిలో నాటేందుకు చర్యలు
- త్వరలోనే వనమహోత్సవం ప్రారంభం



నల్లగండ్లలోని నర్సరీలో సిద్ధంగా ఉన్న మొక్కలు

గచ్చిబౌలి, జూన్ 8(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని అన్ని సర్కిళ్లలో నిర్వహించనున్న వనమహోత్సవంలో భాగంగా నాటేందుకు 6 లక్షల మొక్కలు సిద్ధంగా ఉన్నాయని జోన్ ఇన్‌చార్జి డిప్యూటీ డైరెక్టర్ మహ్మద్ హుస్సేన్ తెలిపారు. మొక్కలు నాటేందుకు అవసరమైన ప్రణాళికలను ఇప్పటికే సిద్ధం చేశామన్నారు. రోడ్లకు ఇరువైపులా, డివైడర్ మధ్యలో నాటేందుకు పూల మొక్కలు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పార్కులు, ఖాళీస్థలాల్లో మొక్కలు నాటుతామని, వర్షాలు ప్రారంభం కాగానే ఈ ప్రక్రియ ప్రారంభమతుందని చెప్పారు. ఏడాది పాటు వనమహోత్సం కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఆసక్తి గల ప్రజలు, సంక్షేమ సంఘాల వారు మొక్కలు నాటాలనుకుంటే వారికి పూర్తి ఉచితంగానే ఇవ్వనున్నట్లు తెలిపారు. అయితే అందుకోసం ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

సర్కిళ్లవారీగా నాటే మొక్కలు ఇలా..

సర్కిల్ పేరు	పెద్ద మొక్కలు	చిన్న మొక్కలు	మొత్తం
యూసుఫ్‌గూడ	9500	45,500	55,000
శేరిలింగంపలి	43,800	2,26,200	2,70,000
చందానగర్	55,835	1,39,165	1,95,0000
పటాన్‌చెరువు	40,000	40,000	80,000
అన్ని సర్కిల్స్ కలిపి	1,49,135	4,50,865	6,00000

అక్రమంగా తరలిస్తున్న డిఫెన్స్ మద్యం పట్టివేత

- ఇద్దరు నిందితుల అరెస్ట్
- రూ.2.30 లక్షల విలువైన మద్యం స్వాధీనం



ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లు, చిత్రంలో నిందితులు (ముసుగులో ఉన్న వారు)

హైదరాబాద్ సిటీ, జూన్ 8(ఆంధ్రజ్యోతి): ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా తరలించి నగరంలో విక్రయిస్తున్న నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్‌పై ఎక్సైజ్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. అక్రమంగా విక్రయిస్తున్న లిక్కర్‌ను సీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో డిఫెన్స్ (ఆర్మీ) మద్యాన్ని అక్రమంగా తరలించి గుట్టుగా విక్రయిస్తున్న ముఠాను ఆదివారం ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి కారు సహా.. రూ. 2.30లక్షల విలువైన 115 బాటిళ్ల డిఫెన్స్ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. డిఫెన్స్ క్యాంటీన్ నుంచి తీసుకొచ్చిన మద్యాన్ని శేరిలింగంపల్లి హఫీజ్‌పేట్ మీదుగా అక్రమంగా తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుకున్న శంషాబాద్ సీఐ ప్రవీణ్ కుమార్ సిబ్బందితో కలిసి దాడిచేశారు. కారులో మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 2.30లక్షల విలువైన మద్యం స్వాధీనం చేసుకున్నారు. చాకచక్యంగా వ్యవహరించి నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌ను అడ్డుకున్న సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి టీమ్‌ను ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం, డిప్యూటీ కమిషనర్ దశరథ్ అభినందించారు.

ఘనంగా హిందూ సామ్రాజ్య శోభాయాత్ర



శోభాయాత్రలో పాల్గొన్న నాయకులు

నిజాంపేట్ , జూన్ 8(ఆంధ్రజ్యోతి): హిందూ సామ్రాజ్య దినోత్సవం సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్‌లో హిందూ సంఘాల ఆధ్వర్యంలో శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ప్రగతినగర్ మూడు కోతుల బొమ్మల సెంటర్ నుంచి వివిధ రహదారుల మీదుగా నిర్వహించిన ఈ యాత్రలో వివిధ సంస్థలు, పార్టీలకు చెందిన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎంఎస్ రాజు మాట్లాడుతూ, భారత దేశంలో హిందువులందరూ అరబ్ మొగల్ మతోన్మాద ఇస్లామ్ పాలకుల దారుణాలకు దిక్కు తోచని స్థితిలో ఉన్నప్పుడు ఆశాకిరణంలా జన్మించిన ఛత్రపతి శివాజీ మహరాజ్, హిందూ మహా సామ్రాజ్య పట్టాభిషిక్తుడైన జేష్ట శుద్ధ త్రయోదశ రోజున మన దేశమంతా హిందూ సామ్రాజ్య దేశంగా జరుపు కుంటారన్నారు. ఈ కార్యక్రమంలో మధు, సుబ్బారావు, సత్య కాటేపల్లి, చక్రధర్, లక్ష్మీ రామారావు, భిక్షపతి, శేషారావు, నరేంద్రచౌదరి, భారతి, శిల్ప, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

సీఆర్ ఫౌండేషన్‌లో స్కానింగ్ కేంద్రం ప్రారంభం

మియాపూర్, జూన్ 8(ఆంధ్రజ్యోతి): హఫీజ్‌పేట్ సీఆర్ ఫౌండేషన్‌లో రోటరీ క్లబ్ వారి సౌజన్యంతో సీఆర్ పాలీ క్లినిక్‌లో సిటీ స్కాన్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ నేత కె.నారాయణ హాజరై స్కానింగ్ రూంను ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో.. నారాయణ మాట్లాడుతూ.. సీఆర్ ఫౌండేషన్‌లో సిటీ స్కానింగ్‌ను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ముఖ్యంగా స్కాన్ 32-96 స్లైడ్‌తో 5ఎంఎం లోపలి వరకు సిటీలు తీయవచ్చన్నారు. కొండాపూర్ పరిసర ప్రాంత వాసులకు తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ డెక్కన్ అధ్యక్షుడు జస్వీందర్ బాగ్లి, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ నితీష్, డిస్ట్రిక్ట్ గవర్నర్ శరత్ చౌదరి, డాక్టర్ జయం చుక్క, ప్రొఫెసర్ డి.ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

---

362 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు

- ఐటీ కారిడార్‌లో అత్యధికంగా నమోదవుతున్నట్లు వెల్లడి

హైదరాబాద్ సిటీ, జూన్ 8(ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వారం రోజుల వ్యవధిలో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్‌లో 362 మందిపై కేసులు నమోదయ్యాయి. ఐటీ కారిడార్ చుట్టు పక్కల ప్రాంతాల్లోనే ఎక్కువ మంది మద్యం తాగి వాహనాలు నడుపుతున్నట్లు తనిఖీల్లో వెల్లడవుతోంది. కమిషనరేట్ పరిధిలో మొత్తం 16 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లు ఉండగా, ఆయా స్టేషన్‌ల పరిధిలో ప్రత్యేకంగా నిర్వహించిన తనిఖీల్లో 362 కేసులు నమోదయ్యాయని సైబరాబాద్ పోలీసులు తెలిపారు. తనిఖీల్లో 260 ద్విచక్ర వాహనాలు, త్రిచక్ర వాహనాలు 24, కార్లు 73, 5 భారీ వాహనాల డ్రైవర్లు మద్యం తాగి డ్రైవింగ్ చేస్తున్నట్లు గుర్తించామని చెప్పారు. పట్టుబడిన వారిలో బీఏసీ(బ్లడ్ ఆల్కహాల్ కాన్‌సెంట్రేషన్) స్థాయి 35 ఎంజీ/100 ఎల్ నుంచి 200ఎంజీ/100 ఎంఎల్‌గా ఉందని, అదేవిధంగా 30 మందిలో 201ఎంజీ/100ఎంల్ నుంచి 200ఎంజీ/100ఎంఎల్‌గా ఉందని తెలిపారు. తనిఖీల్లో పట్టుబడిన వారిపై బీఎన్ఎస్ చట్టం 105 సెక్షన్ ప్రకారం కేసులు నమోదు చేసి, కోర్టులో హాజరుపరిచారు. మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో అత్యధికంగా 64 మంది, శంషాబాద్‌లో 42 మంది, షాద్‌నగర్, చేవెళ్ల పీఎస్ పరిధుల్లో 32, జీడిమెట్ల పరిధిలో 31 మంది చొప్పున మొత్తం 362 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు సైబరాబాద్ పోలీసులు వెల్లడించారు. మద్యం మత్తులో వాహనాలను నడపడం ప్రమాదకరమని, తనిఖీల్లో పట్టుబడితే పదేళ్ల వరకు జైలు శిక్షతో పాటు జరిమానా ఉంటుందన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేసిన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అతిథులు

వాస్కులర్ యాక్సెస్‌పై వర్క్‌షాప్

హైదరాబాద్ సిటీ, జూన్ 8(ఆంధ్రజ్యోతి): వాస్కులర్ యాక్సెస్‌లో అధిక నాణ్యత గత శిక్షణ డయాలసిస్ ఫలితాలను నేరుగా ప్రభావితం చేస్తుందని ఆరెట్ ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ విజయేందర్ రెడ్డి పేర్కొన్నారు. వాస్కులర్ సొసైటీ ఆఫ్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో వాస్కులర్ యాక్సెస్ విధానాలపై గచ్చిబౌలిలోని ఆరెట్ ఆస్పత్రిలో నిర్వహించిన వర్క్‌షాప్ ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి వర్క్‌షాప్‌లు దేశవ్యాప్తంగా బలమైన క్లినికల్ ప్రాక్టీస్, మెరుగైన రోగి సంరక్షణకు పునాది వేస్తాయన్నారు. భారత దేశంలో వైద్య విద్యను మెరుగుపరచడంపై దృష్టి సారిస్తామన్నారు. వాస్కులర్, ఎండోవాస్కులర్ సర్జరీ విభాగం అధిపతి డాక్టర్ చంద్రశేఖర్ చెవిటూరు మాట్లాడుతూ.. డయాలసిస్ సంరక్షణకు ఖచ్చితమైన వాస్కులర్ యాక్సెస్ చాలా అవసరమని, అయినప్పటికీ చాలా మంది వైద్యులకు ఈ నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి తగిన అవకాశం లేదన్నారు. ఈ సదస్సులో అల్ట్రాసౌండ్ ఉపయోగించి సైట్ అసెస్‌మెంట్, వాస్కులర్ యాక్సెస్‌లో సమస్యలను నిర్వహించడం, స్టెనోసిస్ చికిత్సలో డ్రగ్-కోటెడ్ బెలూన్‌ల వాడకం ఉన్నాయని ఆయన వివరించారు.

అర్హులందరికీ రేషన్ పంపిణీ

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 8(ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ రేషన్ పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని బాలానగర్ సివిల్ సప్లై ఏసీఎస్‌వో కల్యాణ్ ఓ ప్రకటనలో తెలిపారు. మూడు నెలల రేషన్ ఒకేసారి ఇస్తున్నామని, లబ్ధిదారులు బియ్యం తీసుకునేందుకు బారులు తీరాల్సిన అవసరం లేదన్నారు. ఈ నెల 30వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ఇచ్చేలా ఆదేశాలు ఇచ్చామన్నారు. గతంలో ఉన్న కార్డుదారులతో పాటు కొత్తగా ఆన్‌లైన్‌లో పేర్లు వచ్చిన వారికి కూడా బియ్యం ఇస్తున్నట్లు తెలిపార

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



ప్రకాశ్‌రావు

కూకట్‌పల్లి, జూన్ 8(ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతిచెందిన ఘటన బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాలానగర్ పీఎస్ పరిధిలోని పాపయ్యయాదవ్‌నగర్‌లో నివాసం ఉంటున్న గడ్డ ప్రకాశ్‌రావు (45) ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. శనివారం రాత్రి వాంతులు కావడంతో కుటుంబ సభ్యులు వెంటనే సమీపంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు చెప్పారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మృతదేహాన్ని పోస్ట్‌మార్టమ్‌కు తరలించిన పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.